జైజై కర్ర గణేశా..!

బోసిలోని కర్ర వినాయకుడు

తానూర్, సెప్టెంబర్ 6 : నిర్మల్ జిల్లా తానూర్ మండలం భోసి గ్రామంలో 61 ఏళ్లుగా కర్ర వినాయకుడు నిమజ్జనానికి దూరంగా ఉంటున్నాడు. చివరి రోజు వాగు నీళ్లను చల్లి ప్రత్యేక గదిని భద్ర పర్చి వచ్చే ఏడాది ప్రతిష్ఠాపన చేయడం అనవాయితీగా వస్తోంది. కోరిన కోరికలు తీర్చే సత్య గణేశుడికి ప్రసిద్ధి గాంచగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా కరీంనగర్, వరంగల్, హైదరాబాద్, మెదక్, ఖమ్మంతో పాటు మహరాష్ట్రలోని నాందేడ్, బోకర్, యవత్‌మాల్ తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అటు పాద యాత్రగా వచ్చి దర్శనం చేసుకుంటున్నారు.

ఉట్నూర్ మార్కెట్‌ను పరిశీలించిన ఏడీజీ

ఉట్నూర్, సెప్టెంబర్ 6 : ఉట్నూర్ డివిజన్ కేంద్రంలోని మార్కెట్‌ను అదనపు డీజీ(లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్ పరిశీలించారు. జైనూర్ సంఘటన తర్వాత ఇక్కడే మకాం వేసిన నేపథ్యంలో శుక్రవారం శాంతిభద్రత పర్యవేక్షణలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు స్థానిక కుమ్రం భీం ప్రాంగణం నుంచి వినాయక్ చౌక్ వరకు మార్కెట్‌ను పరిశీలించారు. శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపి మార్కెట్‌ను తెరిపించారు. అలాగే అన్ని కూడళ్ల వద్ద బందోబస్తును ఏర్పాటుచేశారు. ఈ ఏర్పాట్లతో పాటు మార్కెట్ పూర్తిస్థాయిలో తెరిచారా లేదా అన్న కోణంలో పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సామరస్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.

బోథ్ పీఏసీఎస్ చైర్మన్ సస్పెన్షన్

బోథ్, సెప్టెంబర్ 6 : బోథ్ సహకార సంఘం చైర్మన్ కదం ప్రశాంత్‌ను సస్పెన్షన్ చేస్తూ జిల్లా సహకార అధికారి మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఇటీవల బోథ్‌కు వచ్చిన కలెక్టర్‌కు డైరెక్టర్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో విచారణ జరిన సహకార శాఖాధికారులు చైర్మన్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులు డైరెక్టర్ రాజు యాదవ్, సి.ఉమేష్, నారాయణ, పోశెట్టిలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

చౌకధరల దుకాణం తనిఖీ

తాంసి(భీంపూర్), సెప్టెంబర్ 6: భీంపూర్ చౌకధరల దుకాణాన్ని తహసీల్దార్ నారాయణరావ్ శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్, కీ రిజిస్టర్లను పరిశీలించారు. వినియోగదారులకు మంచి సేవలందించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

టీకాలను వేయించాలి

నేరడిగొండ, సెప్టెంబర్ 6 : గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలను ప్రతి పశుపోషకుడు వేయించాలని పశువైద్యాధికారులు రాథోడ్ జీవన్, సుశీల్ అన్నారు. శుక్రవారం కుమారి, సుర్దాపూర్, నారాయణపూర్, గొలిగూడ గ్రామాల్లో పీపీఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో వీఎల్‌వో వెంకన్న, ఎల్ఎస్ఏ అరుణ్‌కుమార్, వీఏ నరేందర్, గోపాలమిత్ర శివప్రసాద్, సురేశ్, జంగు, పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ

- నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- పారిశుధ్య పనులు పరిశీలన

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 6: నిర్మల్‌లోని 42 వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లో పారిశుధ్య కార్మికులు చేపడుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. వారు చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు, హోటళ్లు, దవాఖానల నుంచి సేకరించిన వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడేయకుండా డంప్‌యార్డుకు తరలించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

నిర్మల్‌అర్బన్: పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ఎదులాపురం: మాట్లాడుతున్న ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 6: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో అరుణరాణి సూచించారు. శుక్రవారం గుండంపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు, అధికారులు కలిసి సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి, ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి, ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, మహిళలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 6 : సీజనల్ వ్యాధులను నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ సూచించారు. ఆదిలాబాద్‌లోని వార్డు నంబర్.48, 49లోని కాలనీల్లో ఫ్రై డే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ దోమలు వృద్ధి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చుట్టూ పక్కల నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. ప్రత్యేకాధికారి డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఆకుల ప్రవీణ్, ప్రకాశ్, మెప్మా టీఎంసీ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

బోథ్, సెప్టెంబర్ 6: పరిసరాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో జీవన్ అన్నారు. కౌఠ(బీ)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

దస్తురాబాద్, సెప్టెంబర్ 6 : పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీడీవో రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శైలేందర్ కన్నయ్య, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఆశ కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

పార్ట్‌టైం ఉపాధ్యాయులను తొలగించడం హేయమైన చర్య

నేరడిగొండ, సెప్టెంబర్ 6 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం పార్ట్‌టైం ఉపాధ్యాయులను తొలగించడం హేయమైన చర్య అని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్.డబ్ల్యు. ఆర్. పార్ట్‌టైం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో పార్ట్‌టైం ఉపాధ్యాయులను తొలగించడంతో విద్యార్థులకు విద్యాపరంగా నష్టం జరుగుతుందన్నారు. అలాంటిది ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేయాల్సి ఉంటుందన్నారు. ఎంప్లాయిస్ అసోయేషన్ సభ్యులు మాట్లాడుతూ తాము పార్ట్‌టైం ఉద్యోగులమన్న పేరుతో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అంకితభావంతో పని చేశామని పేర్కొన్నారు. కనీసం ప్రభుత్వం తమపై ఎలాంటి ఆరోపణ లేకుండా, కారణాలు చూపకుండా ఒకేసారి తొలగించడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విన్నవించారు .కార్యక్రమంలో పార్ట్‌టైం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు శారద, శ్రీలత, కిరణ్, భూలక్ష్మి, శాలిని, సుప్రియ, మమత, శరణ్య, అనూష, రాజేశ్వర్, రామస్వామి, ప్రవీణ్, విజయ్, మహేందర్, సుశాంత్ పాల్గొన్నారు.

బోథ్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పార్ట్‌టైం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తాంసి, సెప్టెంబర్ 6 : మండలంలోని బండల్‌నాగపూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు ఒకే కుటుంబానికి చెందిన విజయ్, ఆకాశ్, అక్షయ్ ఇటీవల చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఆపన్న హస్తం కోసం వారి కుటుంబ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను శుక్రవారం కలిశారు. తక్షణ సహాయంగా బోథ్ ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కలెక్టర్‌తో మాట్లాడి వారి కుటుంబానికి ఉపాధి కల్పించేలా కృషి చేస్తానన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఎదులాపురం, సెప్టెంబర్ 6 : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం ఆదిలాబాద్‌లోని ఎస్టీయూ భవనంలో తెలంగాణ రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్‌మేంట్ అసోసియేషన్(ట్రస్మా) ఆధ్వర్యంలో సభ, జిల్లా అధ్యక్షుడు రంగినేని పవన్‌రావ్ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న 170 మంది ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవంగా ఉంటుందన్నారు. త్వరలోనే ప్రైవేట్ టీచర్లతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులందరికీ విడుతల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేపడుతామన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యలపై వచ్చే అసెంబ్లీలో చర్చిస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ఎంఈవో సోమయ్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, కోశాధికారి రాఘవేంద్రరెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు రంగినేని పవన్‌రావ్, ఆదినాథ్, కోశాధికారి దేవేందర్ పటాస్కర్, ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, సెక్టోరియల్ అధికారి సుజాత్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదగాలి

సోన్, సెప్టెంబర్ 6: మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పాక్‌పట్ల గ్రామంలోని ఆలుచిప్స్ యంత్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా మదర్ యూనిట్ (కోడి పిల్లల పెంపకం)ను సందర్శించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ రేఖ, డీపీఎం విజయలక్ష్మి, ఏపీఎం గంగామణి, అర్జుబాయి, సీసీలు శ్రీనివాస్, వెంకటరమణ, కార్యదర్శి నాగభూషణంరెడ్డి, వీవోఏలు పాల్గొన్నారు.

జిల్లా దవాఖానలో ఎస్డీపీ మిషన్

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 6: నిర్మల్‌లోని జనరల్ దవాఖానలో కలెక్టర్ అభిలాష అభినవ్ చొరవతో సింగిల్ డోనర్ ప్లేట్లేట్ మిషన్ అందుబాటులోకి తీసుకువచ్చామని పర్యవేక్షకులు డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ పరికరం ద్వారా జనరల్ దవాఖానలో ఇన్‌పేషంట్ అడ్మిట్ ఐన వారి కోసం ఎస్డీపీ డోనర్లు అందుబాటులో ఉంటే సదరు పేషంట్‌కు ఉచితంగా ప్లేట్లేట్లు ఎక్కించడం జరుగుతుందన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

ఇచ్చోడ(సిరికొండ), సెప్టెంబర్ 6: సిరికొండకు చెందిన పారిశుధ్య కార్మికుడు దాసరి శ్రీను వారం రోజుల క్రితం మృతి చెందాడు. తల్లిదండ్రులు కోల్పోయి పిల్లలు అనాథలు కావడంతో శుక్రవారం ఆపాద ఫౌండేషన్ వారు నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే గ్రామస్తులు, యువకులు విరళాల రూపంలో రూ.42 వేలు పొగు చేసి అందులో రూ.12 వేలతో అంత్యక్రియలు నిర్వహించారు. మిగతా రూ.30 వేలు అనాథ పిల్ల మేఘన పేరుపై బ్యాంకు డిపాజిట్ చేశారు. అనాథ పిల్లలైన మేఘన, రిష్వంత్‌ను దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, ఉప సర్పంచ్ చందు, నాయకులు రంజాన్, యువకులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ..

దస్తురాబాద్, సెప్టెంబర్ 6 : మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని డాక్టర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో తిరుమల, హెచ్‌ఈవో శైలేందర్ కన్నయ్య, పంచాయతీ కార్యదర్శి శేఖర్, పాఠశాల సిబ్బంది,ఆశ కార్యకర్త సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సమస్యలు పరిష్కరించాలి

కోతకు గురైన పాటగూడ కల్వర్టును పరిశీలిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 6: మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ ఆదేశించారు. శుక్రవారం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టు, వరదలో దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం పాటగూడ, వడగాం, జెండాగూడ, లాల్‌టేకిడి గ్రామాల్లో పర్యటించారు. వరదతో జరిగిన నష్టాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంజి గ్రామంలోని పాఠశాలను సందర్శించారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.15లక్షలు మంజూరు చేశారు. జెండాగూడ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే ఖర్చులతో కూడిన నివేదికలు అందించాలని పంచాయతీ రాజ్ అధికారులకు ఫోన్ ద్వారా సుచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షాను ఫోన్ ద్వారా కోరారు. రుణమాఫీపై రైతులు అందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, పట్టణ అధ్యక్షుడు జహీర్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి పెద్ద పీట

ఇచ్చోడ(సిరికొండ), సెప్టెంబర్ 6: గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. సిరికొండ మండలం లచ్చింపూర్(కే), తిమ్మాపూర్ గ్రామాల్లో పర్యటించారు. లచ్చింపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం వాయిపేట్ వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయించి, భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఇమామ్, మాజీ సర్పంచ్ రఘురాం, బిక్కు, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలకు ప్రత్యేక శిబిరాలు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 6 : నిర్మల్ జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఈ నెల 10 నుంచి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10 న కడెం, దస్తూరాబాద్, ఖానాపూర్, పెంబి, మామడ ప్రాంతాల వారికి రైతు వేదిక సత్తెనపల్లిలో, 11 న కుభీర్, ముథోల్, భైంసా, బాసర, లోకేశ్వరం, తానూర్, కుంటాల, నర్సాపూర్ మండలాల వారికి ఐసీడీఎస్ కార్యాలయం భైంసాలో, 12న సారంగాపూర్, నిర్మల్ రూరల్, లక్ష్మణచాంద, సోన్, నిర్మల్ అర్బన్, దిలావర్‌పూర్ మండలాల వారికి టీఎస్జీవో భవన్‌లో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆయా తేదీలలో జరిగే శిబిరాలకు రావాలని కోరారు.

బీఆర్ఎస్ నేత పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేత కిరణ్ కొమ్రేవార్

కుంటాల, సెప్టెంబర్ 6 : మండలంలోని కల్లూరులో రజనీకాంత్ తండ్రి, మండల కేంద్రంలోని మేకల శ్రీనివాస్ తండ్రి , అంబకంటిలో శేఖర్ రావు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త కిరణ్ కొమ్రేవార్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ జిల్లా మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ పెంటవార్, మైనార్టీ మండలాధ్యక్షుడు ఖదీర్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కిషన్, వంశీ ఉన్నారు.

హెచ్ఐవీపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 6 : హెచ్ఐవీపై అప్రమత్తంగా ఉంటేనే వ్యాధిని అరికట్టవచ్చని జిల్లా పరీక్షల విభాగం సెక్టోరియల్ అధికారిణి పద్మ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ నిర్ధారణ, నివారణ మార్గాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

జైనథ్, సెప్టెంబర్ 6 : ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని తహసీల్దార్ శ్యాం సుందర్ అన్నారు. శుక్రవారం కంఠ గ్రామంలో ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి, ఏపీఎం భగవాండ్లు, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, ఎల్టీ వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, వీవో అధ్యక్షురాలు ప్రమీల, వీవోఏ సవిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మాణం చేపట్టిన గుడిసెలు, భవనాలు తొలగించాలి

బేల, సెప్టెంబర్ 6: బేలలోని భూరన్‌పూర్ శివారులోని సర్వే నంబర్ 29/ఏలో అక్రమంగా నిర్మాణం చేపట్టినటువంటి భవనాలు, గుడిసెలు తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు శ్రీరామ్ నందకుమార్ అన్నారు. శుక్రవారం బేల పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ ఆదివాసీ సంక్షేమ పరిషత్ సహాయ కార్యదర్శులు ఆడ సంతోష్, కడప భీంరావ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

ఇన్‌స్పైర్ నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 6 : ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని డీఈవో ప్రణీత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నంబర్-2లో మండల, జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్ నామినేషన్స్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు మండల, జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాల ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు 14వ తేదీ లోగా అందజేయాలని ఆదేశించారు. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఇతర సాంకేతిక అంశాలపై జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, అదనపు సైన్స్ అధికారి భాస్కర్, రిసోర్స్ పర్సన్ నిఖిలేశ్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాలల నుంచి మండల కోఆర్డినేటర్లుగా నియమించబడ్డ ఉపాధ్యాయులు, వివిధ సబ్జెక్టు ఫోరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాడి ఉత్పత్తులతో ఆదాయం

తాంసి(భీంపూర్), సెప్టెంబర్ 6: పశువుల పెంపకం, పాడి ఉత్పత్తులపై మహిళలు మంచి జీవనోపాధి పొందవచ్చని ఆదిలాబాద్ విజయ డెయిరీ డీడీ మధుసూదన్ రావ్ సూచించారు. భీంపూర్ రైతు వేదికలో శుక్రవారం మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాబార్డు ప్రతినిధి అశోక్ రెడ్డి, మహిత మేనేజర్ శ్రీకాంత్, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ పల్లవి, ఐకేపీ మేనేజర్ ప్రసాద్, ఎంఎంఎస్ ప్రతినిధులు అనసూయ, రమాదేవి, మహిత ప్రతినిధులు ఆదర్శ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కుల సంఘ భవన నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత

భైంసా, సెప్టెంబర్ 6 : కుంటాల మండలం దౌనెల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రూ. 2 లక్షల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం కుల సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో దౌనెల్లి మాజీ సర్పంచ్ హైమద్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్, సుదర్శన్, పోతన్న, నారాయణ, లక్ష్మణ్ సాయిలు, లింగన్న పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు

కుభీర్, సెప్టెంబర్ 6 : మండలంలోని రంగశివుని తండా1 నుంచి మేదన్‌పూర్ వరకు ఫార్మేషన్ అండ్ గ్రావెల్ కోసం మంజూరైన రూ.3లక్షల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. దీంతో పాటు మండలంలోని రాజురా గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంజూరైన రూ.2.5లక్షల నిధుల మంజూరు పత్రాలను గ్రామానికి వెళ్లి వారికి అందజేశారు. ఆయన వెంట నాయకులు తూం రాజేశ్వర్, శంకర్ చౌహాన్, దత్తురాం పటేల్, దిగంబర్ పటేల్, గిరిజనులు ఉన్నారు.

గడ్డెన్నవాగు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తివేత

భైంసా, సెప్టెంబర్ 6: భైంసాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి మహారాష్ట్ర నుంచి వరద వచ్చి చేరడంతో శుక్రవారం ఒక గేటును ఎత్తివేశారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో కింద 1120 క్యూసెక్కుల నీరు రావడంతో ఔట్ ఫ్లో కింద 1120 క్యూసెక్కుల నీటిని బయటకు వదిలారు.

డీఎస్పీకి ఆహ్వానం

ఎదులాపురం, సెప్టెంబర్ 6 : ఆదిలాబాద్‌లోని శ్రీ గోపాల కృష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పంపిణీ చేసే మట్టి వినాయక విగ్రహాల కార్యక్రమానికి డీఎస్పీ జీవన్ రెడ్డిని ఆహ్వానించారు. సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్ కుమార్ ఖత్రి, గేడం మాధవ్, రేణికుంట్ల రవీందర్ శుక్రవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీని కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

డెం